# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 28 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 61 పేజీలు 08 వెల : 6/-


## బీఆర్ఎస్ బాకీ కాటు ఉద్యమం..

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తమపై కేసులు నమోదు చేసినా సరే వెనుకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా.. అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.



## తమిళ నటుడు విజయ్ ర్యాలీలో తొక్కిసలాట..

చెన్నై: తమిళనాడులో శనివారం ఘోర సంఘటన చోటు చేసుకుంది. తమిళగ వెట్రి కళగం (టివికె) అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో నిర్వహించిన సభలో తీవ్ర తొక్కిసలాట జరిగి ఇప్పటివరకు చెన్నై: తమిళనాడులో శనివారం ఘోర సంఘటన చోటు చేసుకుంది. తమిళగ వెట్రి కళగం (టివికె) అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో నిర్వహించిన సభలో తీవ్ర తొక్కిసలాట జరిగి ఇప్పటివరకు 36 మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. కరూర్ ర్యాలీకి విజయ్ అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా రావడంతో అభిమానులు ఆయనను చూడడానికి, దగ్గరికి వచ్చి ప్రసంగం వినడానికి పోటీపడ్డారు. ఆయన వేదిక దగ్గర దాదాపు 30 వేల మంది అభిమానులు ఆయన ప్రసంగం వినడానికి మూకుమ్మడిగా ఉండడం కనిపించింది. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో జనాన్ని అదుపు చేయడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏ ర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేశారు. స్పృహతప్పిన వారి వద్దకు చేరుకునేలా వాటర్ బాటిళ్లను తన వాహనంపై నుంచే జనంలోకి విసిరారు. ఎమర్జెన్సీ అంబులెన్సులకు దారి ఇవ్వాల్సిందిగా తన మద్దతుదారులకు విజ్ఞప్తి చేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆస్పత్రులకు తరలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి ఈ విషాద సంఘటన సమాచారం తెలియగానే ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి చెందారు. " కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని విధాలా సాయం అందించాలని ఆ రోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్ లో సాధారణ పరిస్థితులు తీసుకు వచ్చేందుకు అవ సరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. డాక్టర్లకు, పోలీసు లకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తు న్నా" అని సిఎం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

- ఎన్నో పర్యాకట కేంద్రాలు ఉన్నాయి
- శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీ మణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముందే తేల్చి చెప్పిన టైమ్స్ ఆఫ్ వార్త

నార్మ్యాల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్



8లో..

## మూసీ ఉగ్రరూపం..

- ఉధృతికి నీట మునిగిన ఇండ్లు.. జంట జలాశయాల గేట్లు ఎత్తివేత
- వరద నీటిలో ఎంజీబీఎస్.. బస్సుల రాకపోకలు నిలిపివేత ప్రయాణికుల తరలింపు
- ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్
- పలుచోట్ల పంట పొలాలు మునక..దెబ్బతిన్న రోడ్లు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
మూసీ నది హైదరాబాద్‌ను అతలాకుతలం చేసింది. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగిపోవటంతో మూసీ నదికి ఇరువైపు లా ఉన్న కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. ఎన్నడూ లేనివిధంగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌ను వరద ముంచెత్తింది. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వారిని హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తరలించారు. ముందు జాగ్రత్తగా మూసీ నదిపై ఉన్న లో లెవల్ వంతెనలు మూసేశారు. పురానాపూల్, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ కాజ్‌వేలను మూసేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మూసీ నదికి భారీ వరద పోటెత్తింది. దీంతో శుక్రవారం రాత్రి అధికారులు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లను ముందస్తు హెచ్చరిక చేయకుండానే ఎత్తేయడంతో దిగువన ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగిపోయింది. వెంటనే స్పందించిన హైడ్రా, ఎస్డీఆర్ఎస్ విభాగాలు.. మూసీ వెంట ఉన్న కాలనీల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు

## ఇక హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్

### ఢిల్లీ మెట్రో విధానంలో నిర్వహణకు కసరత్తు

### వాటాల బదిలీపై హెచ్ఎంఆర్ఎల్ దృష్టి

### రెండో దశపై తొలగనున్న ప్రతిష్టంభన




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
నగరంలో ఇక హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) సంస్థ స్వయంగా రైళ్లు నడపనుంది. ఇప్పటి వరకు మెట్రోరైళ్లను నిర్వహించిన ఎల్అండ్ సంస్థ' వైదొలగనున్న నేపథ్యంలో ఢిల్లీ మెట్రోరైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) తరహాలో హెచ్ఎంఆర్ఎల్ రైళ్ల నిర్వహణ చేపట్టే అవకాశం ఉంది. మొదటిదశ మెట్రో ప్రభుత్వం చేతిలోకి రానున్న దృష్ట్యా హెచ్ఎంఆర్ఎల్ ఆధ్వర్యంలోనే రైళ్లు నడవనున్నాయి. ఈ మేరకు ఢిల్లీలో మెట్రో రైళ్ల నిర్వహణపై అధికారులు దృష్టి సారించారు. అక్కడ డీఎంఆర్సీ ఆధ్వర్యంలో పని చేస్తున్న యంత్రాంగాన్ని దృష్టిలో ఉంచుకొని అదేవిధమైన కార్యకలాపాలను హైదరాబాద్లో చేపట్టనున్నట్లు సమాచారం. మరోవైపు ఎల్అ అందట వైదొలగనున్నట్లు స్పష్టం కావడంతో తదుపరి చేపట్టాల్సిన కార్యకలాపాలపై కూడా అధికారులు దృష్టి కేంద్రీకరించారు. ఆ సంస్థకు ఏకమొత్తంగా చెల్లించాల్సిన రూ.2000 కోట్లతో పాటు రైళ్ల నిర్వహణ బాధ్యతల బదిలీని వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఎల్అండ్ తప్పుకోనున్న దృష్ట్యా రూ.13000 కోట్ల బ్యాంకు రుణాలను కూడా ప్రభుత్వమే చెల్లించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఢిల్లీతో పాటు దేశంలోని వివిధ నగరాల్లో మెట్రో రైళ్లను ప్రభుత్వాలే నడుపుతున్నాయి.

TIMES OF VARTHA (28-09-2025)DHNVIVK_times of varha main (13-2).qxd 9/28/2025 7:13 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
28-09-2025


## కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సాధనలో, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కృషి, నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవ కాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసర మని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉ ద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్ర పాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. ఇటీవల మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో కొట్టుకు పోయిన హవేలి ఘనపూర్ మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ 10లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పంటలు నష్టంతో పాటు ఇతర ఆస్తి నష్టాలపై అధికారులు అంచనా వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులు మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉ ట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, ఐ కే పీ, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 3.30 గంటల నుండి రాత్రి వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ రాహుల్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహనీయులు

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన మహనీయులు. ఆయన జీవితమంతా ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రత్యేకత కోసం అహర్నిశలు పోరాడారు. ఆయన త్యాగస్ఫూర్తి మనందరికీ స్ఫూర్తిదాయకం. పోలీసు సిబ్బంది సమాజ సేవలో, ప్రజల భద్రతలో నిరంతరం కృషి చేస్తూ, బాపూజీ చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ , డీఎస్పీలు డి. ప్రసన్న కుమార్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్ , సిఐలు, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## జెడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు స్థానిక సంస్థలఎన్నికల మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య , లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 21 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ కటగిరీలలో మహిళా రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 21 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. జిల్లాలోని 21 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించ బడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించ బడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

## గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.

**మెదక్ మాజీ ఎమ్మెల్యే. పద్మ దేవేందర్ రెడ్డి.**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నిజాం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలు, స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో పాటు తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కొనియాడారు. ఈ మేరకు శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు. బి ఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు ,నాయకులు ,పద్మశాలి సంఘం నాయకులతో కలిసి యం. పద్మ దేవేందర్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి నాయకులు అరుదు అని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన ఆయన నిజమైన త్యాగధనుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అనుసరించిన మార్గం ఈ తరం నాయకులకు మార్గదర్శకమని అన్నారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన బాపూజీ చూపిన దారిలోనే ముందుకు సాగుదామని అని తెలిపారు. నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేశారన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా అధ్యక్షులు మేకల .జయరాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్, వంజరి. జయరాజ్, లింగారెడ్డి, ప్రభు రెడ్డి ,కేవల్ జగదీష్, చింతల. నర్సింలు, తుమ్మ. లక్ష్మీ నారాయణ, మెడిశెట్టి శంకర్, రాజు, సాయిలు, మధు, గౌస్ ఖురేషి, బట్టి. ఉదయ్, రుక్మాచారి, అమీర్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ గౌడ్‌ను సన్మానించిన జర్నలిస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాదు ఉమ్మడి జిల్లా ఎస్సీఎస్టీ కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన రంగు దయాకర్ గౌడ్ ను శనివారం నిజామాబాద్ పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నర్సయ్య, దుర్గం జగన్, బైర శేఖర్, చింతల గంగాదాస్, భూపతి, రవీందర్ గౌడ్, సిరిగాద ప్రసాద్, గంగారెడ్డి, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఈ ఉత్సవాలు జరిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. కేవలం తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, పద్మశాలి, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-09-2025)DHNVIVK_times of varha main (13-2).qxd 9/28/2025 7:14 AM Page 3



# సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

### భారీ వర్ష సూచన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



వచ్చే 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసిన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విధుల్లో నిమగ్నమై ఉన్న సందర్భంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుంచి భారీ వర్షాలు వరదలు, ప్రజావాణి తాత్కాలిక వాయిదా వేయడంపై కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులతో పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ భారీ వర్షాలు వరదలు తాకిడి వలన జిల్లాలో వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనులలో నిమగ్నై ఉన్నందువల్ల ప్రజావాణిని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని సూచించారు. భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భారీ వర్షాలు వరదలు కారణంగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ప్రతి శాఖ అధికారి తప్పక పాటించాలన్నారు.కాజ్‌వేలు, చెరువులు, వాగుల వద్ద ఎవరూ ప్రయాణించకుండా చూడాలన్నారు చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలన్నారు.కరెంట్ స్తంభాలు, రహదారుల వద్ద నీరు నిల్వ ఉంటే వెంటనే స్పందించాలని తెలిపారు.శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వాగులు, చెరువుల వద్ద ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు.వర్షాల వల్ల నీరు కలుషితమై వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, వైరల్ ఫీవర్) ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## నీలాక్యాంప్‌లో బిజెపి ముఖ్య నాయకుల సమీక్షా



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

రెంజల్ మండలంలోని నీలాక్యాంప్‌లో బిజెపి కీలక నేతలు సమీక్షా సమావేశం నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకులు కోయా సాంబశివరావు నివాసంలో జరిగిన ఈ సమావేశానికి బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ అధ్యక్షత వహించారు.ముఖ్యంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించి, మండలంలోని అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ముఖ్య నాయకులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.ఇందుకోసం క్రియాశీలకంగా పనిచేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై ప్రధానంగా దృష్టి సారించారు.ఈసమీక్షా సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, సీనియర్ నాయకులు కోయా వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ గాండ్ల ప్రసాద్, వడ్డెన్న సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, యోగేష్,అంజయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో దొంగతనం చేయడానికి ప్రయత్నించిన దొంగల రిమాండ్

### పోలీస్ లను అభినందించిన జిల్లా ఎస్పీ

### ఎస్బిఐ రీజనల్ మేనేజర్



టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ టౌన్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సబీఐ) లో 08.08.2025 నాడు దొంగతనం చేయడానికి ప్రయత్నించిన నిందితులను, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో, మెదక్ సీఐ మహేష్ గ ప్రత్యేక బృందంతో కలిసి అత్యంత వేగంగా స్పందించి పట్టుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.కేసును అతి తక్కువ సమయంలో విజయవంతంగా చ ఎ కృతజ్ఞతలు తెలుపుతూ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట్ రీజినల్ మేనేజర్ శ్రీ మూర్తి , మెదక్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చారు. నిందితులను పట్టుకున్న సిబ్బందిని అభినందిస్తూ, సీఐ శ్రీ మహేష్ , బృందంలోని పోలీసులు నిఖిల్, నర్సింలు, మల్లేశం, అలాగే ఐటీ కోర్ సిబ్బంది వెంకట్ మరియు మహేందర్ గౌడ్లకు, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా ప్రత్యేక గిఫ్టులు అందజేశారు. అలాగే, జిల్లా పోలీస్ బృందం చూపిన అప్రమత్తత మరియు వేగవంతమైన చర్యలపై ప్రశంసలు కురిపిస్తూ, రీజినల్ మేనేజర్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు గారికి ఒక మొక్కను అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసుల కర్తవ్యనిబద్ధత, సమన్వయం మరియు తక్షణ ప్రతిస్పందన వలననే ఈ కేసును తక్కువ సమయంలో చేధించగలిగామని, భవిష్యత్తులో కూడా ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారని స్పష్టం చేశారు.ఈ అదనపు ఎస్పీ. శ్రీ. మహేందర్ మరియు డియస్పిలు శ్రీ. డి. ప్రసన్న కుమార్, శ్రీ. నరేందర్ గౌడ్ జిల్లా సీఐలు మరియు ఎసై లు సబీఐ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

### కలెక్టర్ తో కలిసి ఏ.టీ.సీ సెంటర్లకు ప్రారంభోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుంచి మంత్రులు జి. వివేక్ వెంకటస్వామి, డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఏ.టీ.సీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.., ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కమ్మర్పల్లి, భీంగల్, నిజామాబాద్ లలో ఐదు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని, దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్ గ్యారంటీ ఉందన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో, మల్టీ నేషనల్ కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలపై కొలువులు పొందేందుకు ఆస్కారం ఉంటుందని, స్వయం ఉపాధికి కూడా ఆ కోర్సులు ఊతమందిస్తాయని షబ్బీర్ అలీ అన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఇన్ స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# జెడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్‌లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 31 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 31 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 5 జెడ్.పి.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 31 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 5 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

### నిజాంపేట మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నిజాంపేట మండల కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% శాతం రిజర్వేషన్ ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తూ,ఏ ముఖ్యమంత్రి చేయని సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. బీసీలకు రాజ్యాధికారం దక్కేలా చేసిన రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా బీసీలందరూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, మండల యూత్ అధ్యక్షులు రామ్ చందర్ నాయక్, బక్కన్న గారి లింగం గౌడ్, నాతి లక్ష్మా గౌడ్, వై వెంకటేశం, సులేమాన్, మెట్టు వెంకట్, మట్టికుంట శ్రీనివాస్,రమావత్ శ్రీనివాస్, సామల మహేష్, గరుగుల శ్రీనివాస్, కొమ్మాట సుధాకర్, ఎల్లా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గా భవాని యూత్ ఆధ్వర్యంలో మహాచండీ హోమం

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలో నస్కల్ గ్రా మంలో శ్రీ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వ యంలో 16 వ వార్షి కోత్స వం లో భాగంగా 6 రోజు శ్రీ దుర్గామాత అమ్మ వారికి మహా చండీ హోమం కార్య క్రమం నిర్వహించారు అందులో భాగంగా ఈరోజు కుటుంబాల వారిగా హోమం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పూజారి విశ్వేశ్వర శర్మ, దేశెట్టి సిద్ధ రాములు, దేశెట్టి లింగం, దొంతరమైన దుర్గయ్య, గుమ్మల మైసయ్య దంపతులతోపాటు మొత్తం 50 దుర్గామాత దంపతుల కుటుంబాలు వారు మహా చండి హోమం, లో శ్రీదుర్గా భవాని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్ లో పౌర హక్కుల దినోత్సవం

### ముఖ్య అతిథిగా ఎస్ఐ రాజేష్




టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం రోజున పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజేష్ హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో ఎవరైనా దూషిస్తే మా దృష్టికి తీసుకురావాలని గుడిలోకి, బడిలోకి,రానివ్వకుండా కులం పేరుతో మాట్లాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, హోటళ్లల్లో అందరికీ ఒకేలాగా ఒకే తీరు గ్లాసులల్లో చాయ్ ఇవ్వాలని మీకు వేరు మాకు వేరు అనే పద్ధతిని ఉంటే అటువంటి అంశాలపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని కోనేరు రంగారావు సిఫారసుల మేరకు ప్రతినెల చివరి రోజున మండలంలోని ఏదో ఒక గ్రామంలో ఇలాంటి పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం చేపడతామని, ఆ గ్రామాలలో ఏవైనా కులాల వారీగా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో జీవించాలని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం సమాన హక్కులు సమాన అవకాశాలు సమాన విద్య అందరికీ అందించే విధంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా వ్యక్తులు కోళ్ల ద్వారా ఓటిపి చెప్పమని అడిగితే చెప్పకుండా జాగ్రత్త పడి మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి,గ్రామ కార్యదర్శి మమత ,నాతి లక్ష్మణ్ గౌడ్,లింగం గౌడ్,ఎల్లం యాదవ్,మద్దికుంటశ్రీనివాస్,దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,మెట్టు వెంకట్ ఈశ్వర్ గౌడ్ సులేమాన్ గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## జానకంపేట్ సొసైటీ మహాజన సభలో కీలక తీర్మానాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జానకంపేట్ మహాజన సభ శనివారం నాడు స్థానిక రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు.సొసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సొసైటీ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి, ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. సొసైటీ కార్యదర్శి గంగారెడ్డి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జమా-ఖర్చులు, వ్యాపార ఖర్చులు,సంఘ నిర్వహణ ఖర్చుల నివేదికలను సభ ముందు చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మిద్దె నరేందర్ మాట్లాడుతూ... సొసైటీ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సొసైటీ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్కీం కింద ఎంపికైనందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రైతులు, సంఘ సభ్యులు తప్పనిసరిగా షేర్లు తీసుకొని సభ్యత్వం పొందాలని ఆయన విజ్ఞప్తి చేయగా, దీనికి సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. కొందరు సభ్యులు వెంటనే ఎఫ్పీఓ లో చేరడానికి సంసిద్ధత వ్యక్తం చేసి, డబ్బు చెల్లించి సభ్యత్వం తీసుకున్నారు. వారిని ఛైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. మహాజన సభలో సభ్యులు భవిష్యత్తు అవసరాలపై దృష్టి సారించి పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.రుణమాఫీ కాని రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మహాజన సభ కోరింది. గ్రామంలో అన్ని రకాల అవకాశాలు ఉన్నందున, ఎన్డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ను వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. సొసైటీకి ఎరువుల నిల్వ కోసం సొంత స్థలం ఉన్నందున, గోదాం నిర్మాణానికి కనీసం రూ.15లక్షలు ఆర్థిక సహాయం చేసి నిర్మించుకోవడానికి వెంటనే చొరవ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేను కోరుతూ తీర్మానించింది.సొసైటీ కోసం ప్రభుత్వం తరఫున వే బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరుతూ తీర్మానించింది. ఈ మహాజన సభలో సొసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ తో పాటు, వైస్ ఛైర్మన్ దాసరి ఒడ్డెన్న, డైరెక్టర్లు,సంఘ సభ్యులు, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపూరి కిషోర్,మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
28-09-2025
4

# 'కమ్యూనిస్ట్ పార్టీలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం'

- భారతీయ జనతా పార్టీది అత్యంత ప్రమాదకరమైన సిద్ధాంతం
- హక్కుల సాధనకు పోరాటాలే మార్గం
- కార్మికుల రిటైర్మెంట్ వయసు 65 కు పెంచాలి
- ప్రభుత్వం కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి
- కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటాలు చేస్తాం
- హామాలీలకు సమగ్ర చట్టం రావాలి
- సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కమ్యూనిస్టు పార్టీల పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, అత్యంత ప్రమాదకరమైన సిద్ధాంతం భారతీయ జనతా పార్టీదని, మతాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయం చేస్తుందని, కార్మిక కర్షకుల శ్రమను దోపిడి చేసి బడా నాయకులకు దోచిపెడుతుందని సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలి, దడువాయి, చాట, స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ 2 వ రాష్ట్ర మహా సభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఉమా మహేశ్వర హాల్ లో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రద్ధ నంద్ గంజ్ హమాలీ జిల్లా భవనం నుంచి శివాజీ చౌక్, రైల్వే గేట్ అవుట్ గేట్ మీదిగా ఉమా మహేశ్వర హాల్ వరకు వేలాది మంది ఏఐటియుసి మార్కెట్ యార్డు సంఘాల ఆధ్వర్యంలో జండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్ చేతుల మీదుగా జండా ఆవిష్కరించారు. ఈ మహా సభలకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య అధ్యక్షత వహించారు. ఈ మహా సభల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహా, సహాయ కార్యదర్శి ప్రవీణ్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకర భూమయ్య, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్ విచ్చేశారు. అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు మాట్లాడుతూ.. నిజామాబాద్ లో సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహా సభ ఘనంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఏఐటియుసి చేసిన పోరాటాల ఫలితంగానే 50 కిలోల బస్తాలు రావడం గర్వకారణమన్నారు. పోరాటాల వల్లనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. హామాలీలకు సమగ్ర చట్టం రావాలన్నారు. చట్టం వస్తే అన్ని అందులో పొందుపరు స్తారని, దింతో న్యాయం జరిగిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు చట్టం ఉందని గుర్తు చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ లతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్ర జండా సత్తా చాటలన్నారు. కమ్యూనిస్టులు భారతంలో కృషుడి లాంటి వారని, కమ్యూనిస్టులు ఏ వైపు ఉంటే ఆ వైపు బలం ఉంటుందన్నారు. ఎలాంటి స్వార్థం లేని సిద్ధాంతాలు గల పార్టీ సిపిఐ అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం సంపద ను అదానీ, అంబానిలకు దోచి పెట్టీ సబ్బండ వర్గాలను మోసం చేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల్లో తక్కువ మంది చేతిలో ఎక్కువ సంపద కుప్పలు కుప్పలుగా ములుగుతుందన్నారు. కమ్యూనిస్ట్ లు చేసే పోరాటం రాహుల్ గాంధీ కూడా చేస్తున్నారని, బీజేపీ చేస్తున్న అన్యాయాలను బయటకు తీసుకువస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తుందని, ఏ దేశంలోకి వెళ్ళిన, ఏ ఖండంలోకి వెళ్లిన ఎర్ర జెండా ఉంటుందన్నారు. రాష్ట్రంలో కూలీ రేట్లు ఒకే విధంగా ఉండాలని, కార్మికుల వయసు 58 నుంచి 65 వరకు పెంచాలని, ప్రభుత్వం పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. పాత చట్టాలు రద్దు చేసి కొత్త చట్టాలు తీసుకురావాలని, రైతుల నుంచి కొంత సెస్ ద్వారా, కార్మికుల ద్వారా, ప్రభుత్వం ద్వారా కొంత జమజేసి కార్మికులకు పెన్షన్ ఇచ్చేలా చూడాలన్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి బారం పడకుండా ఉంటుందని ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాలన్నారు. ఆసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం విద్యా, వైద్యం, పెన్షన్ తో పాటు గూడు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు శివాజీ, మార్కెట్ అధ్యక్షుడు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు యాకూబ్, నిజామాబాద్ జిల్లా హమాలీ యునియన్ అధ్యక్షుడు పరుశురాం, జిల్లా దడువాయి యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్, జిల్లా గుమస్తా అధ్యక్షుడు బాలాంజనేయులు, కూరగాయ వర్తకుల సంఘంఅధిక సంఖ్యలో అధ్యక్షుడు కోబులింగం, హమాలి కార్యదర్శి శ్రీహరి, చాటా వర్కర్ యునియన్ అధ్యక్షురాలు అనసూయ, కూరగాయల వార్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మల్లేష్, స్వరూప రాణి, వివిధ జిల్లాలకు చెందిన మార్కెట్ యార్డ్ వర్కర్ మహిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరానికి ఆదర్శం

**బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కొండా లక్ష్మణ్ బాపూజీ ఈ తరానికి ఆదర్శమని బిసిటియు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ జాతిపిత అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, ఉపాధ్యక్షుడు యు. విజయ్ కుమార్, కోశాధికారి డి. రాజు, బిసిటియు నాయకులు దేవదాసు, సుమన్, వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు రాజ నరేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన మానాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి... నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం తెవడానికి ఎంత కృషి చేశారని, అదేవిధంగా తొలిమాలీ దశ తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ సాధించుకోవడానికి మంత్రి పదవిని రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా సామాజిక న్యాయం జరగాలన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తుందని, బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే ఎలక్షన్ నిర్వహిస్తామని, కాంగ్రెస్ పార్టీ నిబద్ధతో పని చేస్తుందని అన్నారు. యువత కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆలోచనలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నీట మునిగిన పంటలు..

**ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు...**





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం ఇలా వచ్చి చేతికొచ్చిన పంటను గద్దలా తన్నుకపోతుందని రైతులు,కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండాపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి,మంగళ్పహాడ్ గ్రామ శివారులోని పలువురి రైతుల పంటలు అకాల వర్షాలకు పంటచేలల్లో నీరు చేరి మునిపోయి నేలకొరిగాయి. వరిపంట నీటమునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికులకు అండగా ఉంటుంది

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, కార్మికులకు అండగా ఉంటుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గత పది ఏళ్లలో మార్కెట్ యార్డ్ ఉందా లేద అన్నట్టుగా ఉండేదని, రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్కెట్ కళకళలాడుతుందన్నారు. మార్కెట్ యార్డ్ కార్మికులకు అండగా మేముంటామని అన్నారు. 130 మందికి ఇల్లు లేవని నా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

అర్హులైన అందరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. 65 సంవత్సరాల పెంపు ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెతామ న్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇచ్చేలా చూస్తామన్నారు. సిపిఐ మిత్ర పక్ష పార్టీ అని తప్పకుండా కార్మిక కార్ధకులకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక కర్షక పార్టీ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ముందుకు వెళున్నమన్నారు. 200 కోట్ల మహిళలు బస్సులలో ప్రయాణించారని, 6800 కోట్లు మహిళ్ళకు మిగిలిపోయాని గుర్తు చేశారు. సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూస్తామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు. గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్కెట్ లో లైసెన్సులు రెన్యువల్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులను కొంత ఇబ్బంది పెట్టిన గాని కార్మికులను మాత్రం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయ సహకారాలతో మార్కెట్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డులో రైతులకు, కార్మికుల కోసం ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజీ వేణుమామల మార్కెట్ అధ్యక్షులు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు యాకూబ్. నిజామాబాద్ జిల్లా హమాలీ యునియన్ అధ్యక్షులు పరుశురాం, జిల్లా దడువాయి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస గౌడ్, జిల్లా గుమస్తా అధ్యక్షులు బాలాంజనేయులు, కూరగాయ వర్తకుల సంఘం అధ్యక్షులు కోబులింగం, హమాలి కార్యదర్శి శ్రీహరి, చాటా వర్కర్ యునియన్ అధ్యక్షురాలు అనసూయ, కూరగాయల వార్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మల్లేష్, స్వరూప రాణి, వివిధ జిల్లాలకు చెందిన మార్కెట్ యార్డ్ వర్కర్ మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రబీ ధాన్యం బోనస్‌పై రైతుల ఆగ్రహం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గత రబీ సీజన్‌లో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను ఇంత వరకు చెల్లించకపోవడంపై ఎడపల్లి మండల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సింగిల్ విండో మహాజన సభలో రైతులు ఈ అంశాన్ని లేవనెత్తి, తమ నిరసన తెలియజేశారు. సొసైటీ అధ్యక్షుడు పోలమల్కారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రైతులు పట్టుబట్టారు. రైతుల డిమాండ్‌పై స్పందించిన పోల మల్కారెడ్డి,వారి విజ్ఞప్తిని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, బోనస్ డబ్బులు త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాత విండోల పునరుద్ధరణకు రైతులు డిమాండ్ ను లేవనెత్తారు. గతంలో వేరుగా ఉన్న కుర్నాపల్లి, ఠానాకలాన్ సింగిల్ విండోలను ఎడపల్లిలో విలీనం చేయడం. ఈ విలీనాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ రెండు విండోలను తిరిగి వేరు చేసి,గతంలో మాదిరిగానే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. దీంతో, సింగిల్ విండో పాలకవర్గం ఈ డిమాండ్‌కు సంబంధించిన తీర్మానం చేసి, దానిని జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్‌కు ప్రతిపాదనగా పంపింది. రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాలకవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజారాం,డైరెక్టర్ లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# అనాధ పిల్లలకు దుస్తుల పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



దసరా పండుగను పురస్కరించుకొని బోధన్ మండల రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తులు పంపిణి చేశారు. తహసీల్దార్ విట్టల్ చేతుల మీదుగా డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి సనాపటేల్ మాట్లాడుతూ.. సుమారు 12 మంది పిల్లలకు డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం అనాధ పిల్లలకు దసరాకు డ్రస్సులు పంపిణీ చేస్తామని ఎన్నో సంవత్సరాల నుంచి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

# రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు గద్దల రాహుల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

బాల్కొండ మండల్ లోని కిసాన్ నగర్ సెయింట్ ఎలిజబెత్ పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న గద్దల రాహుల్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పి ఈ టి శ్రీకాంత్ తెలిపారు. ముప్కాల్ ఈనెల 28 వరకు జరిగే 35వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు నిజామాబాద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ సుందరి, పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ మేరీ, ప్రైమరీ ఇంచార్జ్ రెవరెండ్ సిస్టర్ సురేఖ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ. శ్రీకాంత్, కవిత క్రీడాకారున్ని అభినందించారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశానుసారం నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సకలజనుల, సబ్బండ వర్గాల ప్రజల సంతోషంగా ఉండాలని, జీవితాంతం పోరాడిన వ్యక్తి అని, సాయుధ పోరాట కాలంలో పెత్తందారులను ఎదిరించిన వారికి న్యాయవాదిగా సేవలందించి, వారి తరపున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నీలిపారన్నారు. అంతేకాకుండా అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, జీవిత మంతా కృషి చేశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్తు తరాల కోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావితరాల కోసం బంగారు బాట వేయ్యాలని పోలీస్ శాఖ సిబ్బందికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిపాలన అధికారి (ఏ.వో) ఆసియా బేగం, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, బషీర్, వనజా రాణి, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తిరుపతి, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ వీరయ్య, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
28-09-2025



## మృత దేహం తరలింపునకు వాహనం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

సాలూర గ్రామానికి చెందిన షాదుల్ల (65 సంవత్సరాలు) అనే వ్యక్తి అనారోగ్య కారణాలతో నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాదుల్ల అనే వ్యక్తి మృత దేహం తరలించడానికి మేము సైతం ఫౌండేషన్ సహాయం అందజేసింది. సాలురా గ్రామానికి చెందిన షాదుల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతి చెందిన షాదుల్లాకు కుటుంబ సభ్యులు లేకపోవడంతోషాదుల్లా సామజికవర్గానికి చెందిన కొంతమంది మేముసైతం సంస్థ నిర్వాహకులను సంప్రదించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ అస్పత్రి నుండి సాలూర వరకు మేము సైతం ఫౌండేషన్ తరపున సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నవీన్ కుమార్ గైని అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహన్ని సాలూరకు పంపించారు.

## గాయపడిన కార్మికుడికి పూర్తి వైద్య ఖర్చులను కాంట్రాక్టర్ చెల్లించాలి

**బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో వాటర్ ట్యాంక్ పై నుంచి పడి తీవ్రమైన గాయాలతో హాస్పిటల్ లో చేరిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు బిన్ని మధుకు వైద్యానికి అయ్యే ఖర్చును హైదరాబాద్ కు చెందిన కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ చెల్లించాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కంటేశ్వర్ ప్రాంతంలో ఉన్న జోన్ 4 వాటర్ ట్యాంక్ పై నుంచి జారి పడి తీవ్రమైన గాయాలతో నగరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికుడు మధు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం దండి వెంకట్ హాస్పిటల్ ఆవరణలో గుమిగూడిన కార్మికులను ఉద్దేశించి దండి వెంకట్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కు, కాంట్రాక్టర్ కు అనేక సార్లు వినతి పత్రాలు సమర్పించినా ధర్నాలు, నిరసనలు వ్యక్తం చేసినా ఇటు మున్సిపల్ కార్పొరేషన్ కు కాని, అటు కాంట్రాక్టర్ కు కాని మున్సిపల్ కార్మికుల ప్రాణాలన్నా వారి సంక్షేమన్నా పట్టింపులేదని దండి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ నగర ప్రధాన కార్యదర్శి గంగా శంకర్, వాటర్ సెక్షన్ యూనియన్ అధ్యక్షుడు కొమ్ము రాహుల్, నాయకులు శ్రీశైలం, వసంత్ జాదవ్, కిరణ్, రాజేందర్, లైనమెన్లు మోహన్, గంగారాం, గంగాధర్ ఐదు జోన్ ల పరిధిలో విధులు నిర్వహించే వాటర్ సెక్షన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాల కోసం అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరి కోతలు మొదలైన నేపథ్యంలో,అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు వెంటనే వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మండల డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా,అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ... మండలంలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమ య్యాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే, దళారులు తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను దోచుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్న కారణంగా కూడా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, కాబట్టి ప్రభుత్వం త్వరగా స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన వరి ధాన్యముకు క్వింటాల్‌కు కనీసం రూ 3,200 మద్దతు ధర కల్పించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక, గత యాసంగిలో వడ్లు అమ్మిని రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బోనస్ డబ్బులు ఇప్పటికీ రైతుల ఖాతాలో జమ కాలేదని గుర్తు చేశారు. తక్షణమే ఆ బోనస్ డబ్బులను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాషా రవి, శ్రీపతి మల్లేష్, హనుమాన్లు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధన కోసం పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా వినాయక్ నగర్ లో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేగులపల్లి భూపతిరెడ్డి ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ వంకిడి గ్రామంలో జన్మించి స్వాతంత్ర%శీ% కోసం పోరాటం చేశారన్నారు. ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారని ఆయన గుర్తు చేశారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్ర సాధనకై తన ఎంపీ పదవికి రాజీనామా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర పోరాటంలో తన స్థలాన్ని కేటాయించి వాటర్ హౌస్ గా మార్చారని తెలిపారు. అయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ ముప్పా గంగాధర్, డిచిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ యాదగిరి నాయక్, పద్మశాలి నగర అధ్యక్షుడు పెంటూ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ‘ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్‌లో ఎన్నో ఉన్నత పదవుల్లో పనిచేశారు’

**ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉన్నతమైన పదవులలో ఆయన పనిచేశారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ జయంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి శ్రీనివాస్ రాజ్యసభ సభ్యునిగా, మాజీ మంత్రి గా, పిసిసి అధ్యక్షుని గా ఎన్నో ఉన్నత పదవులు చేశారన్నారు. రెండు పర్యాయాలు పిసిసి అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ ప్రభు త్వాన్ని అధికరణ తీసుకువచ్చిన ఘనత డి. శ్రీనివాస్ దే అన్నారు. డి. శ్రీనివాస్ ఆశ యాలను నెరవేర్చడానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రాన్ని నిజా మాబాద్ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత డి. శ్రీనివాస్ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ ముప్పా గంగాధర్, డిచిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ యాదగిరి నాయక్, పద్మశాలి నగర అధ్యక్షుడు పెంటూ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

## “ఐ డి ఓ సి అద్భుత దృశ్యం”

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఐడిఓసి (కలెక్టరేట్) ఒక అద్భుత దృశ్యాన్ని సంతరించుకుంది. కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా సాయంత్రం వేళ ఒకవైపు బతుకమ్మ సంబరాలు జరుగుతుండగా అదే సమయంలో ఆకాశమంతా కారు మబ్బులు కమ్ముకున్నాయి. దీంతో ఐడిఓసి ప్రాంగణమంతా కొంతమేర చీకటి ఆవరించుకుంది. దానికి తోడుగా ఐడిఓసి ప్రాంగణంలో ఉన్న మూడు రంగుల జెండా రెపరెపలాడుతున్న దృశ్యం వీక్షకులను ప్రత్యేకంగా ఆకర్షించుకుంది. ఐడీఓసి కార్యాలయం అంతా విద్యుత్ దీపాలతో అలంకరించుకోగా ఈ దృశ్యం అందరిని ఆసక్తిపరిచింది.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో ప్రత్యేక పూజలు

**అన్నదానంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

**ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ హెడ్ క్వాటర్స్ లో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గా పరమేశ్వరి మాత మందిర ఏర్పాట్లలో భాగముగా లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు డీసీపీ ( ఏఆర్ ) రామచంద్రరావు, నిజామాబాద్ ఏసీపి రాజా వెంకట్ రెడ్డి, సీటీసీ ఏ సి పి రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ), తిరుపతి ( వెల్ఫేర్ ), సతీష్ ( హెూమ్ గార్డ్), వినోద్ ( ట్రాఫిక్ ), పోలీస్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్స్ విభాగము, రేంజ్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యాచారం జడ్పిటిసి బీసీ జనరల్‌కి కేటాయింపు

- యాచారం జడ్పిటిసి రేసులో రాచర్ల వెంకటేశ్వర్లు?
- గతంలో యాచారం ఎంపీపీ గా చేసిన అనుభవం....
- 40 ఏండ్లు రాజకీయ అనుభవం.. కలిసోచ్చిన రిజర్వేషన్
- యాచారం మండలంలో ఎమ్మెల్యేకి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు

టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం



రాష్ట్రంలో కలెక్టర్ల, జడ్పీ సీఈఓల ఆధ్వర్యంలో జెడ్పి చైర్మన్ల, ఆయా మండలాల జడ్పిటిసిల రిజర్వేషన్లను తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. అదేవిధంగా ఆర్డీవోల ఆధ్వర్యంలో ఎంపీటీసీల, సర్పంచుల, వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ రిజర్వేషన్లను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఉరుకులు, పరుగులు పెడుతున్నాయి. ఆయా గ్రామాల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు రిజర్వేషన్లపై ఆరా తీసేయడమే కాకుండా పోటీలో నిలిచేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తమ అధినాయకత్వం వద్ద తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించాలని వేడుకుంటున్నారు. రాజకీయ పార్టీలు గెలుపోటములపై అంచనాలు వేసుకుంటున్నారు. టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి యాచారం మండలం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ప్రధాన అనుచరుడు రాచర్ల వెంకటేశ్వర్ల లను అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ యాచారం మండలం జడ్పిటిసి బీసీ జనరల్ రావడం అదృష్టంగా భావిస్తున్నానని, 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం తనకు ఉందని, గతంలో కూడా యాచారం మండలం ఎంపీపీగా చేసిన అనుభవం తనకు ఉందని, యాచారం మండలంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ, మండల అభివృద్ధికి తన వంతుగా ఎంతో కృషి చేసినానని, యాచారం మండలంలో కాంగ్రెస్‌లో తనే సీనియర్ నని, అధిష్టానం ఆదేశిస్తే యాచారం మండలం జడ్పిటిసి గా పోటీ చేసి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి బహుమతిగా ఇస్తానన్నారు.

## ‘మతం చాటున కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక దోపిడిని గమనించండి’

**న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



మతం చాటున కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక దోపిడిని ప్రజలు గమనించాలని, దేశంలో కేంద్ర ప్రభుత్వం అధ్యక్షతన మత రాజకీయాలతో గత 8 సంవత్సరాలుగా దేశ ప్రజలను జీఎస్టీ పేరుతో దోచి బడా బడా కంపెనీలకు, సంస్థలకు కట్టబెట్టిందని ఆర్థిక దోపిడికి పాల్పడిందని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. శనివారం పార్టీ నిజామాబాద్ డివిజన్ రాజకీయ శిక్షణా తరగతుల ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు జీఎస్టీ తగ్గించినం అని గొప్పలు చెప్పుకోవడం అంటే మళ్ళీ ప్రజలను మోసగించడమే అని విమర్శించారు. గతంలో ప్రజలపై విధించిన స్లాబ్ లు తప్పుడివి అని చెంపలు వేసుకోవాలన్నారు. దేశంలోని బడా కార్పొరేట్ కంపెనీలు చేసిన ఉత్పత్తులు (వస్తువులు) అమ్ముడుపోక పోవడంతో నిలువలు నిండు కుండటంతో జీఎస్టీ తగ్గించి ఉత్పత్తులు అమ్ముడు పోయేలా కంపెనీలు మేలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం మతం పేరుతో మెజారిటీ హిందూ ప్రజలను ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకుని మోసం చేస్తుందని, దీన్ని ప్రజలు అర్థం చేసుకుని మోడీ ఆర్థిక దోపిడిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగం, ఉపాధి కల్పన, ఉద్యోగ భద్రత, కార్మిక వర్గం పై పని గంటల పెంపు, శ్రమ దోపిడి, కార్మిక వ్యతిరేక బిల్లులు, ప్రజల భద్రత, అధిక ధరలు, ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలపై నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, మాక్లూర్ మండల కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, డిచ్ పల్లి మండల కార్యదర్శి జె పి గంగాధర్, న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాబూజీకి నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

స్వాతంత్ర సమరయోధులు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మైసల నారాయణ, ఉపాధ్యక్షుడు గాలిపల్లి నారాయణ, సహాయ కార్యదర్శి పద్మ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
28-09-2025


# లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తి దాయకం

## అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం

**వరంగల్,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:**
స్వాతంత్ర సమరయోధుడిగా, నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. లక్ష్మణ్ బాపూజీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం అని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని వరంగల్ నగరం లోని కొత్తవాడ జంక్షన్ వద్ద వున్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హన్మకొండ ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్ ఎదురుగా పద్మశాలి పరపతి సంఘం జేఏసీ హన్మకొండ జిల్లా పట్టణ ఆద్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఈగ మల్లేశం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్తగా చరిత్రలో నిలిచారని, రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా ఎనలేని కృషి చేశారని, స్వాతంత్రోద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారని బాపూజీని కొనియాడారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ నాయకులలో ముఖ్య ప్రముఖులు. నిఖార్సైన తెలంగాణ వాది. భావి తరాలకు బాపూజీ జీవిత చరిత్ర తెలిసే విధంగా పాఠ్యాంశాలలో పొందుపర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా మన భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ కేవలం ఒకే ఒక్క గుజరాత్ రాష్ట్రం లోనే నెలకొల్పబడినది. మన దక్షిణ భారత దేశంలో ఎక్కడా కూడా ఒక్క టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ లేనందున, మన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా లో నెలకొల్పబడిన టెక్స్టైల్ పార్క్ లో కూడా పద్మశాలి చేనేత, జౌళి కార్మికుల పిల్లల చదువులకు ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్, డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ ను నెలకొల్పాలని, యారన్ ముడి సరుకుల మీద కేంద్ర, రాష్ట్రాలూ జిఎస్టి ని పూర్తిగా ఎత్తి వేసి, పద్మశాలి కార్మికులకు తోడ్పాటు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆడెపు రవీందర్, గుండేటి నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, బేతి అశోక్, బైరి శ్యామ్, తుమ్మ రమేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, సాయి చాంద్, వంగరి సూర్యనారాయణ, వైద్యం రాజగోపాల్, చెంద మల్లయ్య, దేవులపల్లి సదానందం, తుమ్మ శ్రీనివాస్, గుర్రం కోటేశ్వరరావు, దాసి చందర్, వంగరి సదానందం, హన్మకొండ, వరంగల్ పట్టణ పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**
చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరధి ప్రాంగణం నందు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ జాతిపిత ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 110వ జయంతి ఉత్సవాలు చిన్న గూడూరు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న గూడూరు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి నరేందర్ కోశాధికారి పులిపాటి నాగన్న రాష్ట్ర బాధ్యులు కుసుమ వెంకటేశ్వర్లు మండల కమిటీ నాయకులు దాసరి శ్రీనివాస్ దాసరి రాంప్రకాష్ గ్రామస్తులు ఘనగాని వేణు పత్తిపాక వీరనారాయణ కొమ్ము మల్లయ్య పిల్లి వీరన్న బెడద మధు తదితరులు పాల్గొని పూలమాలతో సత్కరించి జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

# విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో విద్యార్థి మృతి చెందాడు మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మామడిపల్లి గ్రామానికి చెందిన చింత ప్రవీణ్ రెడ్డి,తన కుమారుడు చింత అభినయ్ తో కలిసి ఈ నెల 26 న పొలానికి నీరుపెట్టటానికి వెల్లి, మోటార్ స్టార్టర్ ఆపే ప్రయత్నంచేయగా,అక్కడున్న వైర్లకు చేతులు తగలడంతో, అక్కడికక్కడనే పడి ఆపస్మారక స్థిలోకి వెళ్ళాడు, ఆదిచూసి తండ్రి ప్రవీణ్ రెడ్డి కేకలు వేయగా, పొరుగు వారైనా తారక్ జగదీశ్, సహాయం అందించి కర్రసహాయంతో విదత్ తీగలను వేరు చేసి, గాయపడిన అభినయ్ ను బంధువునల సహాయంతో నిజామాబాద్ లోని మనోరమ సూపర్ స్పెషాయలిటీ హాస్పిటల్ తీసుకుపోగా, అప్పడికే మృతి చెందాడని డాక్టర్లు తెలిపారని ఎస్ ఐ తెలిపారు.

# ఎమ్మెల్యే కృష్ణా రావు తండ్రి జ్ఞాపకార్థం శ్రీశైలం లో నూతన వసతి గృహప్రవేశం..

## తన తండ్రి పేరుమీద ఈ వసతి గృహం దేవస్థానానికి అందించడం ఆనందంగా ఉంది.. కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య నారాయణరావు పేరు మీద కట్టించిన నూతన వసతి గృహాన్ని ఉదయం శుభముహూర్తాన కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు... ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూకట్ పల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షములతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరిస్తున్నారని తనవంతుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తండ్రి పేరుమీద ఈ వసతి గృహం కట్టించి దేవస్థానానికి అందించడం జరిగిందని తెలిపారు.. ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు...

# ప్రపంచస్థాయి టాప్ 2% సైంటిస్టుల జాబితాలో గణిత శాస్త్ర వేత్త డాక్టర్ శంకర్ గౌడ్ ఎంపిక

## డాక్టర్ శంకర్ గౌడ్ ను సన్మానించిన ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సి హెచ్ రామారావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
ప్రపంచ టాప్ 2% సైంటిస్టుల జాబితాలో జెఎన్‌టియూ హెచ్ ఇంజనీరింగ్ కాలేజీ లో గణిత విభాగంలో కాంట్రాక్టు అధ్యాపకుడిగా పనిచేస్తున్న గణిత శాస్త్రవేత్త డాక్టర్ శంకర్ గౌడ్ కు వరుసగా మూడోసారి చోటు లభించడం పట్ల యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల బృందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సి హెచ్ రామా రావు శంకర్ గౌడ్ ను సత్కరించారు.. ఈ సందర్భంగా సి హెచ్ రామారావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది పరిశోదకులు అందించిన సైటేషన్లు ఆధారంగా, జె ఎన్ టి యూ నుంచి శంకర్ గౌడ్ ఎంపికవడం ఎంతో గర్వ కారణం, మరెన్నో పరిశోదనలు చేసి ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..





# శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్..

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకుడు శివా చౌదరి..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ నాలుగో ఫేస్ లో శివధల్ యువసేన ప్రతినిధి కైత సిరి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి కూకట్ పల్లి కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ , కాంగ్రెస్ యువ నాయకుడు శివా చౌదరి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ సంధ్య, గోపి, ప్రతాప్ రెడ్డి, శివారెడ్డి, కోటిరెడ్డి , రాకేష్ దత్తాత్రేయ, వినయ్, జయ, తదితరులు పాల్గొన్నారు...

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, రాజేశ్వర్ రావు..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, తో కలిసి కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను, ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మండప నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూశరన్నవరాత్రులు సత్యం, ధర్మం, న్యాయం, శాంతి కోసం చెడు శక్తులపై సత్సంకల్పం గెలిచే దివ్యోత్సవమని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సౌహార్దం, సన్మార్గం బలపడేందుకు ప్రతి ఒక్కరూ శక్తిమాతను ఆరాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భన కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, కెపిహెచ్బి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి, నియోజకవర్గం లోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు..

# నర్సింగ్ కళాశాల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడనియోజకవర్గంనియోజకవర్గంనవరుల్లాబాద్ మండలం దుర్గి శివారులో గల నర్సింగ్ కాలేజ్ లో ప్రిన్సిపాల్ భూలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సబురాలకు ముఖ్య అతిథిగా శనివారం నాడు హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పుష్ప దంపతులు.ఈకార్యక్రమంలో బిర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

# తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా నేమూరి శంకర్ గౌడ్ ప్రమాణ స్వీకారం

## శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్...

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నేమూరి శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు ప్రేమ కుమార్. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ హిమాయత్ నగర్ తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారిని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పూల గుచ్ఛము ఇచ్చి శాలువతొ సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శంకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు మండలి దయాకర్, మోకా నాని , కొల్లా శంకర్ ,భోగాది వెంకటేశ్వరరావు ,నాగేంద్ర , కాకుమాను లక్ష్మణరావు , గడ్డం కిషోర్ నాగరాజు , కలిగినీడి ప్రసాద్ ,పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణంకు పిఎసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీకి వినతి

## ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు

## కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తా..

## పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ.

**టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి**



కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు కూకట్ పల్లి నియోజకవర్గం పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సానుకూలంగా స్పందిస్తూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి, సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్,తదితరులున్నారు.

# నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**



బాన్సువాడ పట్టణంలోని సాయి కృప నగర్ ఫేస్ 2 కాలనీలో పోచారం తండావాస్తవ్యులు, బాన్సువాడ మండల బంజారా సేవ సంగ్ మాజీ అధ్యక్షులు రాము రాథోడ్ సోదరుడు శంకర్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై వారి కుటుంబసభ్యులకుశుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులుపోచారంశ్రీనివాసరెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలనాయకులు,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-09-2025)DHNVIVK_times of varha main (13-2).qxd 9/28/2025 7:14 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
28-09-2025


# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను జయప్రదం చేయండి

- లంబాడీలు వలసవాదులు కాదు.. మూలవాసులమే
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టే కుట్రలను అడ్డుకుందాం
- లంబాడీల ఐక్యతకే విజయభేరి
- మానుకోట నేలపై లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీ -చరిత్ర సాక్షిగా ఏకమవుతున్న జాతి గళం
- లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీకి భారీ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మానుకోట జిల్లా కేంద్రంలో 28న జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభ చరిత్రాత్మకంగా నిలిచేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం కురవి మండలంలోని పెద్దతండా గ్రామంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బంజారా బిడ్డలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ %-% "లంబాడీలమైన మనము ఎప్పటినుండి ఈ నేలపై జీవిస్తున్నామో చరిత్ర సాక్ష్యమే. మేము వలసవాదులు కాదు, మేమే ఈ నేల మూలవాసులు. స్వాతంత్ర్యం రాకముందే, బ్రిటిష్ మరియు నైజాం పాలనలోనే లంబాడీలను ఎస్టీలుగా గుర్తించారు. కానీ నేడు కొన్ని లంబాడీ వ్యతిరేక శక్తులు స్వార్థపూరిత రాజకీయాల కోసం అన్నదమ్ములుగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య విభేదాలు రేపాలని ప్రయత్నిస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. లంబాడీల ఐక్యతే వారి బలం. "మన జాతి ఆత్మగౌరవం ఎవరూ దెబ్బతీయలేరు. దేశంలోనే అత్యధిక లంబాడీ జనాభా కలిగిన పార్లమెంట్ కేంద్రమైన మానుకోట నుంచి బలమైన సందేశం వెలువడాలి. ఇది మన జాతి గౌరవ యాత్రగా, మన హక్కుల పరిరక్షణ పోరాటంగా నిలవాలి" అని పేర్కొన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, కార్మికులు, వర్తకులు, కళాకారులు, సాదులు, ప్రతి తండా ప్రజలు రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనబెట్టి ర్యాలీకి తరలివచ్చి ఏకతా శక్తిని చూపాలని. "ప్రతి తండా నుండి కనీసం వందలాదిమంది రాకుండా ఉండకూడదు. మన ర్యాలీ మన గళం, మన గళమే మన హక్కులను కాపాడే శక్తి" అని బంజారా బిడ్డలకు మాజీ మంత్రి ఇంకా చెప్పారు %-% "మానుకోట పోరాటాల గడ్డ. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, గిరిజన ఉద్యమాల్లోనూ లంబాడీ జాతి పాత్ర మరపురాని దాన్ని. రేపటి ర్యాలీ ఆ గౌరవాన్ని తిరిగి వెలుగులోనికి తీసుకువస్తుంది. చరిత్రలో ఈ సభను సువర్ణాక్షరాలతో లిఖించుకునేలా ప్రతి లంబాడీ కుటుంబం నడుం బిగించాలి" అని స్ఫూర్తిదాయకంగా అన్నారు. "మన ఆత్మగౌరవ ర్యాలీ మన బలం, మన ఐక్యత, మన ఉనికిని చాటి చెప్పే వేదిక. మనం ఎవరమో, మన హక్కులు ఏమిటో దేశానికి రేపు మానుకోట నుంచి బలంగా తెలియజేద్దాం" అని సత్యవతి రాథోడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్, బిఆర్ఎస్ పెద్దతండ మాజీ సర్పంచ్ వనిజ శ్రీరామ్, తాట్యతండ మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, బానోత్ జగదీష్, బానోత్ శంకర్, హనుమంతు, బాదావత్ మోతిలాల్, రాజారాం, శ్రీరామ్, రాందాస్, కళ్యాణ్, సతీష్, రామ్మోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ బి అధికారులు మేలుకొని రోడ్డును బాగుపరచండి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడనియోజకవర్గంకోటగిరి మండల కేంద్రం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కొత్తపల్లి వెళ్లే రోడ్డుతో పాటు కోటగిరి నుంచి పొతంగల్ వెళ్లే రోడ్డు గుంతలమైన మారిందని ఆర్ అండ్ బి అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడకపోవడం సిగ్గుచేటని ఆర్ అండ్ బి అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జెల్లపల్లి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారిందని అక్కడే ఉన్న ప్రధాన రహదారి పెద్ద గుంతల మయంగా మారిందని కోటగిరి నుంచి రుద్రూర్ కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల భయంగా మారిందని అక్కడక్కడ, పట్టించుకునే నాధుడు కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నుంచి , అనేక రోజు నుంచి రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని ఇప్పటికైనా సోయి లేకుండా నిద్ర వస్త లో వున్న ఆర్అండ్బి నిద్ర లేవాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

# రక్తదానం చేసిన దాతలకు ధ్రువీకరణ పత్రాలు అందజేత...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి జిల్లా కోర్ట్ లోని అడ్వకేట్ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి హైకోర్టు జడ్జి నరసింహారావు, జిల్లా జడ్జి సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్,జడ్జి నాగమణి,జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ల చేతుల మీదుగా శనివారం నాడు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు అయ్యల సంతోష్, విజయ్ కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# సోనియాగాంధీ,రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బి సి లకు 42 రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కి,అధినాయకులు రాహుల్ గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతు, మొదట బాన్సువాడ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుఅనుముల రేవంత్ రెడ్డి ల చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పుట్టపాకలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం, రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి-భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ... 'క్విట్ ఇండియా ఉద్యమం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయాలు. చేనేత కుటుంబంలో జన్మించి దేశానికి సేవ చేయడం గౌరవకారణం" అని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షుడు గజం సత్యనారాయణ, కార్యదర్శి పగిడిమర్రి బావన ఋషి,చెరుపల్లి రామలింగం, గూడెల్లి బాలరాజు, చిట్టిపోలు నాగరాజు, గోలి సాంబయ్య, మార్ కొండయ్య, దేవాలయ కార్యదర్శి గజం సత్యనారాయణ, సంస్థాన్ నారాయణపురం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గజం శ్రవణ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాన్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి

## పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

టైమ్స్ ఆఫ్ వార్త-సంస్థాన్ నారాయణపురం, రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విడం సాయి కిషోర్ నేత మాట్లాడుతూ... "క్విట్ ఇండియా ఉద్యమం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమం వంటి సమరాల్లో కీలకపాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయాలు. చేనేత కుటుంబంలో జన్మించి దేశానికి, రాష్ట్రానికి మహత్తరమైన సేవలు చేయడం గౌరవకారణం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు గర్దాస్ రాఘవేంద్ర, సూరపల్లి గణేష్, సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్, గుర్రం సత్యనారాయణ, గంజి రాజేష్, దోర్నాల శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం వార్డు రిజర్వేషన్లు కేటాయించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడగ్రామీణ మండలం బోర్లాం క్యాంపు థండా గ్రామ మండలంపంచాయితి పరిధిలోని వార్డు రిజర్వేషన్జనాబప్రతిపాదికన 50% కంటే ఎక్కువ మంది ఎస్టి జనాభా కలదు. కాని రిజర్వేషన్ లో కేవలం 1 వారు మాత్రమే రిజర్వు చేశారు. దయచేసి కనీసం 3 వార్డులు వచ్చే విధంగా చూడగలరని కోరుతూ శనివారం నాడు బొర్లం క్యాంప్ బారాస నాయకుడు బోడ రామచందర్ స్థానిక ఎంపీడీవో కోరుతూ శనివారం నాడు బొర్లం క్యాంప్ బారాస నాయకుడు బోడ రామచందర్ స్థానిక ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారత ఈ కార్యక్రమంలో భార స నాయకులు గాండ్ల కృష్ణ, ఎర్రవటి సాయిబాబా, రమేష్ యాదవ్, బొల్లిబోయిన శేఖర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బాపూజీ సేవలు చిరస్మరణీయం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్వాడ మున్సిపల్ కార్యాలయంలో తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు బాబు బాన్స్వాడ మున్సిపల్ కార్యాలయంలో తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు పూలమాలవేసినివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కొంతసేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు న్యాయం
## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలొ గ్రామ పంచాయతీ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమమునకు శంకుస్థాపన చేసి మాట్లాడినారు. ఇప్పటివరకు గ్రామానికి 14 ఇందిరమ్మ ఇండ్లు రావడం జరిగింది. ఇంకా మూడు నెలల తర్వాత మరో 10 ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చినారు. అదేవిధంగా అన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ను కట్టుతున్న సమయంలో పరిశీలించినారు. రాష్ట్ర ప్రభుత్వంసన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత కరెంటు లాంటి ఎన్నో పథకాలని అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డి సి సి బి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీనియర్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, జనార్ధన్, మారగాని వెంకటయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్, గ్రామ శాఖ ఏశమల్ల వెంకన్న, దాసరి శ్రీను,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇల్లంద ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఆనందంగా 2002-03 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సంబరాలు**

**22 వసంతాల తర్వాత కలిసిన స్నేహితులు**

**వర్ధన్నపేట,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:**
ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు. తను చదువుకునే రోజుల్లో చేసే అల్లరి. వారితో కలిసి ఆడిన ఆటలు. అన్నీ ఒక మధురమైన జ్ఞాపకాల్ని గుర్తు చేసుకుంటూ 22 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు ఒకరికొకరు పంచుకున్నారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 2002-03 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు అందరూ కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరంతా వాట్సప్ వేదికగా గత మూడు నెలల నుంచి మిత్రుల ందరూ ఒకరికి ఒకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాలలో స్థిర పడిన వారు ఒకరోజు ముందుగానే గ్రామాలకు చేరుకున్నారు. అప్పట్లో వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి, వారిని శాలువాలతో సత్కరించి, పూజించి గురువుల ఆశీర్వాదాలను పొందారు. అనంతరం ఒకరిని ఒకరు కలుసుకొని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లోనీ జ్ఞాపకాలను తలుచుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.... తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, తీర్చిదిద్దిన గురువులకు సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలో 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్ రావు, సుధాకర్, శ్రీనివాసచారి, శ్రీకాంత్, మడ్డి నరసింహస్వామి, దయాకర్ రావు, విద్యార్థులు జడ సతీష్ , ఆబర్ల రాజు, మిటుకుల నరేష్, వీరబోయిన రమేష్, ఉప్పునూతల రామ్మూర్తి, ఏశబోయిన రాజు, బోయిని రాజ్ కుమార్, గడ్డం కుమార్, జోగుల కుమారస్వామి, సట్ల మహారాజు, సంగినేని భీమరాజు, తాండ్ర భాస్కర్, తాళ్లపెల్లి వేణు, నరుకుడు కుమారస్వామి, తాటికాయల రాజు, తాటికాయల రమేష్, నస్కూరి మహేందర్, బర్ల యాకయ్య, అన్నబోయిన రాజు, గోనే అనిల్, గోనె రాజు, తుమ్మల రమేష్, దేవేందర్, పరమేష్, కంజర్ల భాస్కర్, గౌస్ పాష, గుంశ, బోలేశ, మంజుల, స్వప్న, రజిత, రమ, రజిత, శ్రీలత, రజిని, అనిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి మకరతోరణం, త్రిశూలం విరాళం

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని సంగమేశ్వర్ కాలనీలో గల శ్రీ కనకదుర్గాదేవి ఆలయం మూలవిరట్టుకు రూ.60 వేల విలువ చేసే మకరతోరణం, త్రిశూలాన్ని ఆలయ ధర్మకర్త లిలిపోచారం శంభు రెడ్డిలిలి శనివారం సమర్పించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలపై భక్తులు ప్రశంసలు కురిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా ఆలయ నిర్మాణానికి మాజీ స్పీకర్ లిలిపోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ నిధుల ద్వారా రూ.25 లక్షలు మంజూరు చేయగా, మిగిలిన వ్యయాన్ని స్వంతంగా భరించి ఆలయాన్ని అంగరంగ వైభవంగా నిర్మించి కాలనీవాసులకు అంకితం చేశారు. అదేవిధంగా రూ.70 లక్షల ప్రభుత్వ నిధులతో దుర్గామాత ఫంక్షన్ హాల్‌ను నిర్మించి అందించారు.ప్రతి సంవత్సరం జరిగే బోనాలు, గణపతి ఉత్సవాలు, నవరాత్రి ఉత్సవాలకు ఆయన కుటుంబం విశేష సహకారం అందిస్తోంది. గత రెండు సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలు ఆయన పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇలాగే ఆలయ అభివృద్ధికి ఆయన సేవలు కొనసాగాలని కాలనీవాసులు, భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంబిలిపూర్ రాజు గురుస్వామి, డాక్టర్ కోత్వాల్ తుకారాం, గండిపేట్ శ్రీనివాస్, కాసోజి నరసన్న చారి, ఆలయ కమిటీ ప్రతినిధులు, భవానీమాల స్వాములు, మాతాస్వాములు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**



సూర్యపేట జిల్లా కేంద్రంలో, భగత్ సింగ్ నగర్ 19వ ,వార్డులో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఆరవ రోజు వైభవంగా నిర్వహించారు .అమ్మవారు శనివారం నాడు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారము లో ఉన్న అమ్మవారు ను మా కుటుంబాలను జిల్లా పాపలను కలకాలం చల్లంగా చూడు తల్లి అని భక్తులకు దర్శనం చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మాత కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

**మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, డాక్టర్ వన్నాల వెంకటరమణ**






**వరంగల్,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:**
స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఎనలేని కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు. శనివారం రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు పాయల్ శంకర్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరై, కొండా లక్ష్మణ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమంలో చేనేత కార్మికులు కీలక పాత్ర పోషించారు. ఆర్థికంగా వెనుకబడిన చేనేత కార్మికులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతోనే తమ హక్కులు సాధ్యం అని తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవడానికి, ఉద్యమానికి తమ మద్దతును తెలుపుతూ ఉద్యమంలో పాల్గొనడం ద్వారా తమ ఉనికిని చాటుకున్నారు. ఉద్యమానికి గ్రామీణ ప్రాంతాల నుండి మద్దతును అందించడంలో సహాయపడ్డారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర చాలా కీలకమైనదని, తెలంగాణ రాష్ట్రం అవతరించేంత వరకు బాపూజీ పోరాట ప్రతిమను ప్రదర్శించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం బీసీ వర్గాల వారిని ఏకం చేసి, అనేక నిరసనలు, ఉద్యమాలు, మేధోపరమైన చర్చల్లో బాపూజీ పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ లో సత్తా చాటిన గోవిందాపురం (ఏ) గ్రామ వాసి

**రాష్ట్రంలో 92వ ర్యాంకుతో 'డీపీఓ' పోస్ట్ సాధించిన భాగం నిఖిల రామచంద్ర**



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామ వాసి, భాగం రాము, గీతాదేవి ల కుమార్తె(భాగం నారాయణరావు నిర్మలాదేవి మనవరాలు) భాగం నిఖిల గ్రూప్ వన్ లో సత్తా చాటి జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) పోస్ట్ సాధించింది. మొదటి మొదటి నుండి చదువుల్లో రారాణి గానే నిలిచింది. పదవ తరగతి వరకు డీఏవి పబ్లిక్ స్కూల్లో చదివి, విజయవాడ (గొల్లపూడి) నారాయణ జూనియర్ కాలేజీలో 98% మార్కులతో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది. నారాయణ ఐఏఎస్ అకాడమీలో 90% మార్కులతో కాలేజ్ టాపర్ గా డిగ్రీ పట్టా అందుకుంది. దూరవిద్య ద్వారా ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన నిఖిల యుజిసి నెట్ రాసి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించారు. తాజాగా వెలువడిన గ్రూప్ వన్ ఫలితాలలో స్టేట్ 92వ ర్యాంకు సాధించి డీపీఓ పోస్ట్ సాధించారు. ఆమె విజయం పట్ల గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు భాగం నిఖిల డిపిఓ పోస్ట్ సాధించటం గోవిందాపురం ఏ గ్రామానికి గర్వకారణం అని అన్నారు. గ్రామస్తులు, మండల అధికారులు అభినందనలు తెలిపారు

# కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

**టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని**
చింతకాని మండలంలోని నాగులవంచ బైపాస్ రోడ్ సమీపంలోని ప్లాట్లలో ఉన్న శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని భక్తులు పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాలను పురోహితులు రాళ్లబండి వెంకటరమణ శాస్త్రి, రాళ్లబండి అరుణ్‌కుమార్ శాస్త్రి భక్తిపూర్వకంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆలస్యం నాగమణి, అనగాని సీత, మాజీ ఎంపీటీసీ సభ్యులు మునుకుంట్ల నాగరత్నం, గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, ఆలస్యం శ్రీనివాసరావు, నిర్వహణ కమిటీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు, ఇమ్మడి కాశయ్య, తాతా మోహన్‌రావు, తాతా వెంకటి, మునుకుంట్ల లాల్ బహదూర్ శాస్త్రి, అనగాని రామారావు, అమరబోయిన పుల్లయ్య, గుడ్ల సాయి గణేష్, పరసగాని నాగేశ్వరరావు, మద్దినేని శ్రీనివాసరావు, ఆలస్యం ఘన, కందిమల్ల రామారావు, కందిమల్ల రవి, కందిమల్ల లక్ష్మణ్, అనగాని వీరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కనకదుర్గమ్మ భక్త బృందం కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంది.



# శ్రీ కనక దుర్గాదేవి ఆలయానికి ఆటోమేటిక్ హారతి మిషన్ విరాళం

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



బాన్సువాడకు చెందిన రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీత, విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్, స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీత, రచయిత, ప్రస్తుత ఎస్.ఆర్.ఎన్.కె. ప్రభుత్వ డిగ్రీ, పి.జి. స్వయం ప్రతిపత్తి కళాశాల అకాడమిక్ కౌన్సిల్ మెంబర్ డా. కోత్వాల్ తుకారాం తన ధర్మపత్ని లిలికోత్వాల్ భారతిలిలి సమేతంగా శనివారం శ్రీ కనక దుర్గాదేవి దర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి తమ వంతు సేవగా రెండు కంచు గంటలు, రెండు మేళాలు, డమరుక సహిత ఆటోమేటిక్ హారతి ఎలక్ట్రికల్ మిషన్‌ను ఆలయ ధర్మకర్త పరిగె ప్రేమల శంభు రెడ్డి, కమిటీ సభ్యులు, భక్తుల సమక్షంలో అందజేశారు. గత వార్షికోత్సవం సందర్భంగా కూడా అమ్మవారికి భజన వాయిద్యాలను భక్తిభావంతో అందజేసిన విషయాన్ని ఆలయ కమిటీ గుర్తు చేసింది. "డా. కోత్వాల్ కుటుంబానికి జగన్మాత అమ్మ దివ్య ఆశీస్సులు పుష్కలంగా లభించాలి"అని కమిటీ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త పోచారం శంభు రెడ్డి, గండిపేట్ శ్రీనివాస్, కాసోజి నరసన్న చారి, అంబిలిపుర్ రాజు గురుస్వామితో పాటు ఆలయ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
గాంధీ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు ధరావత్ కమలమ్మ ఇంటికి దర్వాజా ఎత్తే కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్, చింతకాని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం మైనార్టీ నాయకులు ఎస్కే ఖాన్, సుతా రి మేస్త్రి తురక రాంబాబు, చల్ల వెంక టేశ్వర్లు ,ధరావత్ ఆదిశంకర్, ధరావత్ నాగరాజు ఇండ్లలబ్ధిదారులుపాల్గొన్నారు.



# శ్రీ లలిత త్రిపురసుందరి అలంకారంలో కనకదుర్గమ్మ

**టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని**




నాగులవంచ గడివి సెంటర్‌లో దాత కీర్తిశేషులు తాత వెంకటేశ్వరరావు దంపతులు అందించిన శ్రీ కనకదుర్గమ్మ తల్లి శనివారం శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. పూజా కార్యక్రమాలను పురోహితులు దాములూరి వెంకటేశ్వర శర్మ, దాములూరి నాగబాబు భక్తిపూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్, మాజీ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, గ్రామ పెద్దలు అంబటి సైదేశ్వర్రావు, ఏటుకూరి రవి, మునుకుంట్ల సుబ్బారావు, అంబటి లచ్చయ్య, సామినేని బాబురావు, తాతా శ్రీనివాసరావు, కొమ్మినేని బాబు, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, పొన్నం రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నిర్వహణ కమిటీ సభ్యులు ఆలస్యం వెంకట్రావు, బండి అనిల్‌కుమార్, పాపినేని అవినాష్, పొన్నం అభిరామ్, ఆలస్యం నరసయ్య, ఆలస్యం రామారావు, కిలారి తరుణ్, అభిలాష్, నెల్లూరి సురేష్, బండి గౌతమ్, ఆల స్యం సుధాకర్, అంబటి సాకేత్, వల్లభి గోవిందరావు, రౌతు నరేష్, కాసరగడ్డ బంటి, ఆలస్యం రవి, ఆలస్యం నరసయ్య, డాక్టర్ మురళి, తన్నీరు విక్కీ, నేతి వెంకట నరసయ్య, ఆలస్యం కృష్ణకాంత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీటలపై మైలవరపు లింగయ్య దంపతులు, ఆత్మకూరి నాగేశ్వరరావు దంపతులు, ఆలస్యం నవీన్ దంపతులు, ఆలస్యం సందీప్ దంపతులు కూర్చుని అమ్మవారి అలంకారాన్ని దర్శించుకున్నారు.

# ఏకగ్రీవం కానున్న రాఘవపురం గ్రామపంచాయతీ

**తల్లి, కొడుకుకు వరించిన అదృష్టం..**

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
మండలంలోని రాఘవాపురం గ్రామపంచాయతీ రిజర్వేషన్లు రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీ మహిళకు దక్కింది. ఆ గ్రామంలో ఎస్సీ వారు ఒక్క కుటుంబం మాత్రమే ఉంది .ఆ కుటుంబంలో తల్లికి మరియు కొడుకుకి మాత్రమే ఓటు ఉంది. అందువల్ల తల్లి సర్పంచ్ గా, కొడుకు వార్డు నెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యే అవకాశం ఉంది.






**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (28-09-2025)DHNVIVK_times of varha main (13-2).qxd 9/28/2025 7:14 AM Page 9



## ముందే తెల్చి చెప్పిన టైమ్స్ ఆఫ్ వార్త

# నార్మ్మాల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్‌స్వీప్






విజయం సాధించిన బిఆర్ఎస్ డైరెక్టర్ లు

### నార్మ్మాల్ ఎన్నికల్లో విజయం సాధించిన ముగ్గురు బిఆర్ఎస్ డైరెక్టర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన మదర్ డెయిరీ డైరెక్టర్ల ఎన్నికల్లో మూడు స్థానాలన్నీ బీఆర్ఎస్ ఖాతాలో పడ్డాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అంచనా సరిగ్గా నిజమైంది. భవిష్యత్తులో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి చెప్పిన అంచనాలు కూడా తప్పకుండా తాకాయి. ఎన్నికల ముందు సుమారు 250 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల చైర్మన్లతో కాంగ్రెస్ క్యాంపులు పెట్టినా ఓటింగ్ సమయానికి భారీ డబ్బు లావాదేవీలు జరగడంతో బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించారు.

**గెలుపొందిన బీఆర్ఎస్ అభ్యర్థులు**

- ☞రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి-154 ఓట్ల మెజారిటీ
- ☞సందిల భాస్కర్-240 ఓట్ల మెజారిటీ
- ☞కర్నాటి జయశ్రీ-172 ఓట్ల మెజారిటీ

ఎన్నికల ప్రక్రియలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రంగ ప్రవేశంతో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్య ఉన్న అవగాహన కూడా పనిచేయలేదని సమాచారం. ముగ్గురికి ముగ్గురు డైరెక్టర్లను గెలిపించుకోవడం బీఆర్ఎస్‌కి భారీ బూస్ట్‌గా మారింది.

## కాత్యాయని అవతారంలో భక్తులకు అమ్మవారి దర్శనం

ఐనవోలు,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:




ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఆవరణలో గల శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయ నందు దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం (ఆరవరోజు) అమ్మవారు కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం మిచ్చారు. నవశక్త్యార్చన దుర్గాసూక్త పారాయణము శ్రీలలిత ఖడ్గమాలా అష్టోత్తర శతనామార్చన త్రిశతి శ్రీచక్రార్చన కార్యక్రమాలను నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కమ్మగాని ప్రభాకర్ గౌడ్, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ, శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్, భక్తులు, అర్చక సిబ్బంది, ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎంపీటీసీల రిజర్వేషన్లు ఖరార్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలో ఎంపీటీసీల రిజర్వేషన్లు ఖరారు అయినాయి.కొదుమూరు బీసీ జనరల్ , నాగులవంచ వన్ బీసీ జనరల్, లచ్చగూడెం బిసి, పాతర్లపాడు బీసీ, తిమ్మినేనిపాలెం బీసీ, నాగిలిగొండ బీసీ, నాగులవంచ 2 ఎస్సీ ,నేరడ ఎస్సీ, ప్రొద్దుటూరు ఎస్సీ, మత్కేపల్లి జనరల్ ,రామకృష్ణాపురం జనరల్ ,చిన్న మండవ జనరల్ ,చింతకాని జనరల్, పందలపల్లి జనరల్.

## అమ్మవారి సన్నిధిలో దీపాలంకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



దసరా దేవి నవరాత్రులను పురస్కరించుకొని మాక్లూర్ యువజన సంఘం నెలకొల్పిన దుర్గా భవాని సన్నిధిలో దీపాలంకరణ నిర్వహణ జరిగింది. సురేశ్ శాస్త్రి అదేనుసారం మహిళామణులు ప్రతి ఇంటినుండి 5 ప్రమిదలకు తక్కువకాకుండా, పిండితో తయారు చేసిన ప్రమిదలు తేగా, వాటిని మాలదారణ స్వాములతో ఓం, స్వస్తిక్, అమ్మవారి ఆకారంలో ఏర్పాటు చేసి వెలిగించిగా చూడటానికి కనులు చాలంతా శోభయాణంగా కనులకు ఇంపుగా ఏర్పాడ్డది. చూసిన జనులంతా పిలకించిపోయారు.ఇట్టి కార్యక్రమం గూర్చి నరసింహుల సురేష్ శాస్త్రి విపులంగా భక్తులకు వివరించారు. అమ్మవారిని గాజులతో అందంగా అలంకరించారు. నేడు బతుకమ్మపండుగ సందర్బంగా బతుకమ్మను అమ్మవారి సన్నిదానం నుండి బతుకమ్మ పాటలు పాడుతూ,గ్రామ చింతల చెరువులో నిమజ్జనం చేస్తారాని కమిటి తెలియజేశారు.

## చేయూత అందించిన శ్రీరామాంజనేయ ట్రాక్టర్ యూనియన్

టైమ్స్ ఆఫ్ వార్త-నాగారం



నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ సభ్యుడు జెట్టి శ్రీనివాస్ తల్లి ఇటీవలె అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి శ్రీరామాంజనేయ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు రూ.40 వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు వేముల జానకి రాములు, ఉపాధ్యక్షుడు వెంకన్న యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-నాగారం



వ్యవసాయ మార్కెట్ కమిటీ తిరుమలగిరి ఆధ్వర్యంలో నాగారం మండలం వర్ధమాన్ కోట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పశువులకు ఆరోగ్య రక్షణ కోసం వైద్య సేవలతో పాటు పోషకాహారాన్ని అందిస్తున్నామని, ఈ శిబిరాలను రైతు సోదరులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు భైరబోయిన సైదులు, ఆంజనేయులు, వెంకన్న, సాయిలు, చారి, మార్కెట్ కమిటీ సిబ్బంది, పశు సంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ ఇసుక రవాణా

- చొప్పకట్లపాలెం చెక్ పోస్ట్ గుండా తెలంగాణలోకి ట్రాక్టర్ల ద్వారా తరలింపు
- చెక్ పోస్ట్ ఉన్నప్పటికీ ఇసుక రవాణా పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న స్థానికులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్






ఆంధ్రా నుంచి తెలంగాణకు అక్రమ ఇసుక తరలింపు కట్టడిచేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినప్పటికి ఇసుక అక్రమార్కుల ఆగడాలు ఏమాత్రం ఆగడం లేదు, వివరాల్లోకి వెళితే బోనకల్ (మం) చొప్పకట్లపాలెం చెక్పోస్ట్ వద్ద అక్రమ ఇసుక రవాణా నిరాటంకంగా కొనసాగుతోంది.ట్రాక్టర్ల ద్వారా ఇసుక తెలంగాణలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలంపల్లి ఇసుక మున్నేరు నుంచి పెంట్యలవారిగూడెం మీదుగా తెలంగాణకు విచ్చలవిడిగా పట్టపగలు పెంట్యేలవారిగూడెం నాయకులు పెంటేల నరేష్ పోలంపల్లి గ్రామానికి చెందిన మాడుగుల సురేష్ ఇద్దరు కలిసి మేము అధికార పార్టీ మనుషులం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు మాకు అందరి అండదండలు ఉన్నాయి'మా ట్రాక్టర్లకు మినహాయింపు ఉంది'అంటూ అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారన్నారు.చెకోపోస్ట్ ఉన్నప్పటికీ ఇసుక రవాణాను అధికారులు నియంత్రించకపోవడం పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా స్థానికుల సమాచారంతో పట్టుకున్న ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు కు తరలించారు.

## ఎంపీడీవో ప్రాంగణంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

**బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లిన ప్రాంగణం**

**మహిళా ఉద్యోగుల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**



పర్వతగిరి,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:

బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని ఎంపీడీవో ప్రాంగణంలో మదర్ తెరిస్సా మండల సమైక్య ఏపీఎం రాజీర్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఉద్యోగులతోపాటు ఎంపీడీవో, తాసిల్దార్, మండల సమైక్య కార్యాలయాల మహిళా ఉద్యోగులు తంగేడు, గునుగు, బంతి, చామంతి మొదలగు తిరొక్క పువ్వులతో బతుకమ్మలను అలంకరించి గౌరమ్మను పూజించారు. బతుకమ్మ మైదానమును తలపించే విధంగా వివిధ శాఖల మహిళా ఉద్యోగులు బతుకమ్మలతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోనికి తరలిరావడంతో బతుకమ్మ ఆటపాటలతో ప్రాంగణమంతా దద్దరిల్లింది. స్వీట్లు పంచుకొని సంతోషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో సుశీల్, మదర్ తెరిసా మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు స్వప్న, రజిత, ఫరీదా, సీసీ దేవేంద్ర, ఎమ్మెస్ సిబ్బంది రాధిక, అరుణ, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, సెర్ప్ సిబ్బంది గోలి కొమరయ్య, వర్గాల సుధాకర్, శ్యాంసన్, వివోఏలు యాకస్వామి, రాజయ్య, లావణ్య, సంతోష, రాజేశ్వరి, మహిళా ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ఉగ్రరూపం..

(మొదటి పేజీ తరువాయి)..

తరలించారు. అధికారులు, పోలీసులు మూసీ పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాల వరద బాధితులకు హెలికాప్టర్, డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నీరు చేరుతుందన్న సమాచారంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ పోలీసు శాఖలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా చాదర్‌ఘాట్, శంకర్‌నగర్, గోల్నాక డివిజన్ పరిధిలోని కృష్ణానగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలించారు. పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాల్స్‌ను పునరావాస కేంద్రాలుగా మార్చి బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. నది ఉధతి పెరగడంతో ముసారంబాగ్ బ్రిడ్జిని మూసేశారు. రాకపోకలను నిలిపేశారు. జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు.

మూసీ వరద ఉధృతికి మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లోకి పూర్తిగా నీరు చేరింది. వరద నీరు బస్టాండ్ ప్రాంగణంలోకి చేరడంతో, టీజీఎస్ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపేశారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌కు వెళ్లే రెండు ప్రధాన బ్రిడ్జీలు నీట మునగడంతో పరిస్థితి తీవ్రంగా మారింది.

## కుల వ్యవస్థ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడుదాం...

**సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి**



హనుమకొండ,సెప్టెంబర్27,టైమ్స్ఆఫ్ వార్త:

దేశ ప్రజల ఐక్యతకు ప్రధాన అడ్డంకిగా మారిన కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజలంతా సంఘటితంగా పోరాడాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. శనివారం హన్మకొండ లోని నయీంనగర్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, కుల నిర్మూలనే ధ్యేయంగా మహాత్మా జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ వారోత్సవాలు పురస్కరించుకొని ( సెప్టెంబర్ 24 నుండి 30 వరకు నిర్వహించే) కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశం డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ... దేశంలో ఓట్లు, సీట్లు, రాజకీయ అధికారం కోసం పాలకవర్గ పార్టీలు కుల వ్యవస్థను పెంచి పోషిస్తూ, ప్రజల్లో కుల వైశామ్యాలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి-ఆర్ఎస్ఎస్ బ్రాహ్మణీయ మనువాద ఆధిపత్య విధానాలు అనుసరిస్తున్నదని, దీనివలన దేశంలో దళిత, గిరిజన, బడుగు, ముస్లిం మైనారిటీ అణగారిన వర్గాలపై కుల, మత వివక్ష, అణిచివేత, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజం వలన దేశ లౌకిక వ్యవస్థకు, పౌరుల ప్రజాస్వామిక హక్కులకు ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజల మెదళ్లలో కుల కట్టుబాట్లు, కుల ఆచారాలు నింపేవారు మహాత్మ జ్యోతిబాపూలే, పెరియార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల వారసులు కారని, కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకలించి వేసి, కుల నిర్మూలన కోసం పోరాడే వారు మాత్రమే నిజమైన వారసులని ఆయన అన్నారు. సమాజంలో మనిషి సాంఘిక మనుగడకు, ఆత్మగౌరవానికి కులం ప్రధాన అడ్డంకిగా మారిందని, ప్రజలంతా కుల, మతాలు లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, భావి భారత పౌరులు చదివే పాఠ్యపుస్తకాల్లో కుల నిర్మూలనా భావజాలాన్ని ప్రవేశపెట్టాలని, కుల దురహంకారంతో దాడులకు, హత్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అక్షరశక్తి పత్రిక ఎడిటర్ ముల్క రవి, అఖిలభారత ఐక్య రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, కేయూ రీసెర్చ్ స్కాలర్ మాదాసి రమేష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహ రావు, న్యూడెమోక్రసీ పార్టీ అనుబంధ పి.డి.ఎస్.యు. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అర్జున్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు వంశీ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999